## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



గన్‌ఫౌండ్రీ: కళింగ కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ నృత్య శిక్షణాలయం ఎస్‌వీఎస్ కళా నికేతన్ సంస్థ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. నాట్య గురువు డాక్టర్ హేమ వనసర్ల శిష్యబృందం వివిధ అంశాలపై చక్కటి హావాభావాలతో చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కళాకారులు శృతి, అనూష, మనస్విని, కీర్తన, హర్షిత, వర్ష తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాహుల్‌చంద్ర



నాంపల్లి: బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నాంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి రాహుల్‌చంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎల్.దీపక్‌రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాహుల్‌చంద్ర మాట్లాడుతూ..తనపై ఎంతో నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ నియామకానికి సహకరించిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



ప్రదర్శనలో కేఆర్.రాజ్‌కుమార్, ఫక్రుద్దీన్, భాస్కర్ తదితరులు

అబిడ్స్: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరి జనరల్ ఏలూరి శ్రీనివాస్, డిప్యూటీ సెక్రెటరి జనరల్ ముజీబ్ హుస్సేనీ పిలుపు మేరకు హైదరాబాద్ జిల్లా డీఈఓ కార్యాలయం నుంచి ఆర్టీసీ కళ్యాణ మండపం వరకు పెద్ద ఎత్తున ప్రదర్శన చేస్తూ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీఎస్జీఓస్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు కేఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి ఎండీ ఫక్రుద్దీన్, ఉపాధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ..వందలాది మంది ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పాత పెన్షన్ విధానం అమలయ్యే వరకు తమ విద్యాశాఖ ఉద్యోగుల నిరసన కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, మధుకర్, నవీన్, గాయత్రి, వెంకటేష్, అశోక్, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో ఫ్లాగ్‌మార్చ్



పోలీస్ కవాతులో పాల్గొన్న డీసీపీ స్నేహ మెహ్రా

చాంద్రాయణగుట్ట: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని ఛత్రినాక పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఆర్‌ఏఎఫ్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఉప్పుగూడ స్టేషన్ రోడ్డు నుంచి ప్రారంభమైన ఈ కవాతులో దక్షిణ మండలం డీసీపీ స్నేహమెహ్రా, ఛత్రినాక డివిజన్ ఏసీపీ సి.హెచ్.చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్ కె.నాగేంద్ర ప్రసాద్ వర్మ పాల్గొన్నారు. సున్నితమైన పాతబస్తీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రజా భద్రతకు భరోసా కల్పిస్తామని పోలీసులు తెలిపారు. మొగల్‌పురా ఇన్‌స్పెక్టర్ శ్రీను ఆధ్వర్యంలో నాగుల్‌చింత, సుధా టాకీస్, గౌలిపురా, సుల్తాన్‌షాహి తదితర ప్రాంతాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.

### కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో..

సంతోష్‌నగర్: వినాయక ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలను పురస్కరించుకొని కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఆర్‌ఏఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హఫీజ్‌బాబానగర్, ఉమర్ కాలనీ, కచ్చి రోడ్డు, ఏ బ్లాక్ తదితర ప్రాంతాల్లో ఈ ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా కంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ కమల్ కుమార్ మాట్లాడుతూ... ఉత్సవాలను ఇరువర్గాల ప్రజలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.

## వాంబే గృహాల పరిశీలన

చాంద్రాయణగుట్ట: జంగమ్మెట్ డివిజన్‌లోని రవీంద్రనాయక్ నగర్‌లో శిథిలావస్థకు చేరిన వాంబే గృహాల సముదాయాన్ని హౌసింగ్ బోర్డు అధికారులు సోమవారం పరిశీలించారు. కూలే స్థితిలో ఉన్న వాటితో భయం భయంగా బతుకుతున్నామని స్థానికుల విజ్ఞప్తి మేరకు హౌసింగ్ బోర్డు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, డీఈ ఫయాం, బండ్లగూడ మండల ఆర్.ఐ మధుసూదన్‌లు కూలేదశలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. మొత్తం 36 ఇళ్లను కూల్చివేసి..వీటి స్థానంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపుతామని ఈ సందర్భంగా అధికారులు స్థానికులకు వివరించారు.



గుడిమల్కాపూర్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్, బీజేపీ నాయకుడు అమర్‌సింగ్ తదితరులు



అమర్‌నగర్‌లో.. గ్రేటర్ బీజేపీ నాయకుడు జయప్రకాష్



పూజల్లో బీజేపీ నాయకుడు దేవర శ్రీనివాస్



పూజల్లో గోషామహల్ బీజేపీ సీనియర్ నాయకుడు ఆల పురుషోత్తమ్‌రావు



శివసాయినగర్‌లో..



గోషామహల్‌లో..ఎమ్మెల్యే రాజాసింగ్



నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు



శాంతి మండల్ నవయుగ ఆధ్వర్యంలో..



బెలున్స్ అన్‌లిమిటెడ్ గణపతి మండపం వద్ద శివప్రకాష్ ఆధ్వర్యంలో..



బంజారా దర్వాజ వద్ద..బాబురావు తదితరులు



జియాగూడ భరత్‌నగర్ యూత్ అసోసియేషన్‌లో..



ఇమాంపురాలో..అన్నదానం చేస్తున్న మదిర సత్యనారాయణ



సంజయ్‌నగర్ శ్రీ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్‌లో..విజయానంద్



శ్రీరాంనగర్ కాలనీలో..

# గణనాథుడికి ఘనంగా పూజలు

గణపతి నవరాత్రి ఉత్సవాలు చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం పలు ప్రాంతాల్లోని విఘ్నేశ్వరుడి మండపాల వద్ద అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు ఆయా మండపాల్లోని గణనాథులను దర్శించుకొని పూజలు చేశారు. పలు ప్రాంతాల్లో గణపతి విగ్రహాలను ఆటాపాటలతో నిమజ్జనాలకు తరలించారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం



గౌలిగూడలో..రిషికేశ్వర్‌చారి, చిన్న శెట్టి శ్రీను ఆధ్వర్యంలో..



శ్రీరామచంద్రవ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



ఈగల్ ఫ్రెండ్స్ మండపంలో..గుంట సిద్దేష్, బొద్దం విజయ్ యాదవ్



ఇంద్రానగర్‌లో.. కాంగ్రెస్ నేత పర్వతాల రాజేందర్



బాలాగంజ్‌లో గజేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



గుడిమల్కాపూర్‌లో రాష్ట్ర దుర్గావాణి సంస్థ ప్రముఖ్ వాణి పూజలు



గజానంద్ యువ సమితి ఆధ్వర్యంలో..



సైఫాబాద్ ఫిడ్డ్ కళాశాలలో..



జోషివాడిలో..గోషామహల్ ఏసీపీ సుదర్శన్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌లు



గోషామహల్‌లో.. ఆనంద్‌కుమార్‌గౌడ్, ఆర్‌వీ మహేందర్‌ను సత్కారం



బేగంబజార్‌లో..గడ్డం శ్రీనివాస్ యాదవ్, సంతోష్‌గుప్తా

## సకాలంలో నిమజ్జనాన్ని పూర్తి చేయాలి



చార్మినార్: సకాలంలో వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని పూర్తి చేయాలని దక్షిణ మండలం డీసీపీ స్నేహ మేహ్రా ఉత్సవాల నిర్వాహకులకు సూచించారు. సోమవారం రాత్రి హుస్సేనీ ఆలంలోని పాల్కి గార్డెన్‌లో పోలీస్-ఉత్సవాల నిర్వాహకుల సమావేశం జరిగింది. గణేష్ ఉత్సవ వేడుకలు, చివరి రోజు నిమజ్జనం సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఈ సమావేశం జరిగింది. చార్మినార్ ఏసీపీ పి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తాము నిర్దేశించుకున్న సమయానికి ముందుగానే మండపాల నుంచి వినాయకులను నిమజ్జనానికి తరలించాలని కోరారు. పాతబస్తీలో కొనసాగే శోభాయాత్ర సందర్భంగా ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవం పూర్తి చేయడానికి ఇప్పటికే తగిన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. చార్మినార్, హుస్సేనీ ఆలం, బీజేపీ నాయకులు టి. ఉమామహేంద్ర, పవన్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సీరత్-ఉన్-నబీ ఉత్సవాలు



కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు అజ్మతుల్లా హుస్సేనీ, మైనార్టీ కమిటీ చైర్మన్ తారిక్ అన్సారీ

గోల్కొండ: చిన్నారుల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేందుకు ప్రవక్త మహ్మద్‌పై క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మత్ ఉల్లా హుస్సేనీ అన్నారు. సోమవారం షేక్‌పేట్ డివిజన్ టోలిచౌకీ సూర్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీరత్-ఉన్-నబీ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు ప్రవక్త మహ్మద్ జీవితంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలిచిన విద్యార్థులకు ఆయన రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీతో కలిసి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆసిఫ్‌హుస్సేన్ సోహెల్, తామీర్ ఏ మిల్లత్ అధ్యక్షుడు డాక్టర్ ముస్తాక్ అలీ, టోలిచౌకీ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్ రమేష్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్ ఖాన్, నవీన్‌యాదవ్, ఖలీక్ ఉర్ రహమాన్, జాఫర్ మసూద్, జూబేర్ తదితరులున్నారు.

## ఎఫ్‌టీసీసీఐ టూరిజం ఫొటోగ్రఫీ కాంటెస్ట్ విజేతలకు సత్కారం



విజేతలతో ఎస్.మన్వి జగన్, మహేష్‌కుమార్

నాంపల్లి: తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య (ఎఫ్‌టీసీసీఐ) టూరిజం కమిటీ ఆధ్వర్యంలో వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా నిర్వహించిన ఎఫ్‌టీసీసీఐ తెలంగాణ టూరిజం ఫొటోగ్రఫీ కాంటెస్ట్ 2025 విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. సోమవారం సాయంత్రం రెడ్‌హిల్స్‌లోని ఫెడరేషన్ హౌస్‌లో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఎస్.మన్వి జగన్, గౌరవఅతిథిగా టీఎస్‌టీడీసీ డిప్యూటీ జనరల్ మేనేజర్ మహేష్‌కుమార్ హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు ఆర్.రవికుమార్, సీనియర్ ఉపాధ్యక్షుడు కె.కె. మహేశ్వరి, టూరిజం కమిటీ చైర్మన్ ప్రకాష్, కో చైర్మన్ డి.రమచంద్రం, జ్యూరీ సభ్యులు సత్య ప్రసాద్, సతీష్, ఎఫ్‌టిసిసిఐ డైరెక్టర్ పి.సంగీత, సీనియర్ ఆఫీసర్ విశాల పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి భరోసా



చాంద్రాయణగుట్ట: జంగమ్మెట్ రవీంద్రనాయక్ నగర్‌లో ఆదివారం విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన భరత్ నాయక్ కుటుంబసభ్యులను కాంగ్రెస్ పార్టీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఇన్‌చార్జి బోయ నగేష్ సోమవారం పరామర్శించారు. భరత్ నాయక్ పార్థివదేహానికి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం తరఫున అందాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించి అందేలా చూస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఆదివాసి రాష్ట్ర కో ఆర్డినేటర్ గణేష్ రాథోడ్, సీనియర్ నాయకులు ప్రమోద్‌రెడ్డి, టి.అనిల్, శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం




నాగేశ్వర్ దంపతులను సన్మానిస్తున్న అదనపు డీసీపీ కృష్ణగౌడ్ తదితరులు

గోల్కొండ: పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సౌత్ వెస్ట్ జోన్ అదనపు డీసీపీ కృష్ణగౌడ్ అన్నారు. గోల్కొండ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఆదివారం ఆయనను గోల్కొండ పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన టోలిచౌకీ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్‌తో కలిసి నాగేశ్వర్‌రావుకు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..35 ఏళ్లుగా క్రమశిక్షణతో విధులు నిర్వహించిన నాగేశ్వర్‌రావు ఉన్నతాధికారుల మన్ననలతో పాటు అవార్డులు, రివార్డులు కూడా పొందారన్నారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ ఇన్‌స్పెక్టర్ బి.సైదులు, డీఐ రాజేందర్ కుమార్ తదితరులున్నారు.

## ఆత్మహత్యలను నివారించాలి



లోగోను ఆవిష్కరిస్తున్న సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ తదితరులు

గోల్కొండ: క్షణికావేశానికి లోనవడం, తొందరపాటు నిర్ణయాల వల్ల ఎందరో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ జి.చంద్రమోహన్ అన్నారు. సోమవారం ఆయన ప్రపంచ ఆత్మహత్యల నివారణ వారోత్సవాన్ని మెహిదీపట్నంలోని తన కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సీనియర్ సైకాలజిస్టు డాక్టర్ ఎం.ఏ.ఖరీమ్‌తో కలిసి ఆత్మహత్యల నివారణపై హెల్ప్ లైన్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వయస్సుతో సంబంధం లేకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు మానసిక నిర్బంధానికి గురి కావద్దు అని సైకాలజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఏ. ఖరీమ్ అన్నారు. తమ ఆలోచనలను, మానసిక ఉద్వేగాలను నియంత్రించుకున్న వారే జీవితంలో విజయాలు సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి రమేష్, అంజనమూర్తి తదితరులున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య శిబిరంలో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్, కార్పొరేటర్ సమీనా బేగం

యాకుత్‌పురా: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ సూచించారు. మిలాద్-ఉన్-నబీ సందర్భంగా మజ్లిస్ పార్టీ ఆధ్వర్యంలో తలాబ్‌కట్టా షాజాహన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో పాల్గొన్న స్థానికులకు కంటి వైద్య నిపుణుడు డాక్టర్ హసన్ సబేరి ఆధ్వర్యలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను, కళ్ల అద్దలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు తలాబ్‌కట్టా షాజాహన్ ఫంక్షన్ హాల్, క్యూబా మసీద్, కమ్యూనిటీహాల్, మౌలాకా చిల్లా, కుర్మగూడ, సంతోష్‌నగర్ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు ఈ శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తలాబ్‌చంచలం కార్పొరేటర్ సమీనాబేగం, మజ్లిస్ పార్టీ యాకుత్‌పురా ఇన్‌చార్జి యాసర్ అరాఫత్, ఏరియా కమిటీల అధ్యక్షుడు, బస్తీల ప్రజలు పాల్గొన్నారు.

## గీతా రామస్వామికి పురస్కారం ప్రదానం



పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న కేవీ రమణాచారి

సుల్తాన్‌బజార్: శ్రీకృష్ణ దేవారాయ తెలుగు భాషా నిలయం 125వ స్థాపన దినోత్సవాలు సోమవారం సుల్తాన్‌బజార్‌లోని తెలుగు భాషా నిలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రావిచెట్టు లక్ష్మీనర్సమ్మ స్మారక పురస్కారాన్ని హైదరాబాద్ బుక్ ట్రస్టీ గీతా రామస్వామికి భాషా నిలయం అధ్యక్షుడు డాక్టర్ కేవీ రమణాచారి చేతులు మీదుగా ప్రదానం చేశారు. ఉదయం గ్రంథాలయ సదస్సులో భాగంగా పౌర గ్రంథాలయాలు–నాడు, నేడు అనే సదస్సు జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రియాజ్ హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఓయూ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్. సుదర్శన్‌రావు, పౌర గ్రంథాలయాలు–నాడు, నేడు అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. భాషా నిలయం సలహాదారు డాక్టర్ ఎస్.సుదర్శన్‌రావు, స్థాపన దినోత్సవ ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ వి.కిషన్‌రావు, పూర్వ అధ్యక్షులు నూతి శంకర్‌రావు, ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్‌రావు, ఎన్‌వీ జనార్దన్‌రావు పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్

చార్మినార్: ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. నర్కిపూల్ బాగ్‌లోని జోనల్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాంద్రాయణ సర్కిల్‌కి చెందిన ఇంజినీరింగ్ సమస్యపై ఒకటి, చార్మినార్, ఫలక్‌నుమా సర్కిళ్లకి చెందిన టౌన్ ప్లానింగ్ విభాగం సమస్యలపై రెండు ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ..బస్తీలు, కాలనీల్లో ప్రధానంగా నెలకొన్న సమస్యలను స్థానికులు ప్రజావాణిలో తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జోనల్ జాయింట్ కమిషనర్ డి.శంకర్ సింగ్, ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ విష్ణువర్ధన్, మలేరియా విభాగం ఎస్ఈ నామాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన అనంతనాదం సంగీతోత్సవం



తబలా వాయిస్తున్న కళాకారుడు రాఘవేంద్ర

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ రాఘవేంద్ర మిషన్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తాధ్వర్యంలో అనంతనాదం పేరిట సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన సంగీతోత్సవం ఆహుతులను అలరించింది. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ..సంగీతం మనసుకి ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు శాంతి సామరస్యాన్ని చేకూర్చడంలో దోహదపడుతుందన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం నుంచి తబల వాయిద్యంలో డిప్లొమా పూర్తి చేసిన యువ కళాకారుడు ఎం.రాఘవేంద్ర వినూత్న ప్రయోగం చేయడంపై అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు ఆనంద్ చక్రపాణి, తబలా మాస్టర్ విశ్వనాథం, డాక్టర్ జైస్వాల్, చంద్రశేఖర్, కృష్ణారావు, రాఘవేంద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.